మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-జరుగుమల్లి : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌యం అనూరాధ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అందుకు ప్రతిఒక్కరు తమ తమ ఇళ్లల్లో మొక్కలు నాటాలని, ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పూర్ణ చంద్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మణిపూర్ ఘటనపై నిరసన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మణిపూర్‌లో జరిగిన ఘటనపై నిరసిస్తూ సీపీఐ అధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు, నీలం లాజర్ ఆధ్వర్యంలో జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరగాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మాట్లాడకపోవడంపై వున్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి అల్లర్లు, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామయ్య, పి తిరుమలయ్య, నయీం బెగ్, నీలం లాజర్,రాజ పిచ్చయ్య,మరికొందరు ముస్లీం సోదరులు క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి వాసు వ్యాపారరీత్యా అమెరికాలో స్థిర పడ్డాడు. ఆయన కుమారుడు అభినవ్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఎమెల్యే మరో సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర శుక్రవారం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. దర్శిలోని కురిచేడు రోడ్డులో గల కాశీ నాయన వృద్ధ ఆశ్రమం, శ్రీ షిర్డీ సాయి బాబా వృద్ధ ఆశ్రమం, శ్రీ వెంకట రమణ వృద్ధ ఆశ్రమం లలో వారం రోజులు పాటు అన్నదానా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు రవీంద్ర తెలిపారు.

పంట నమోదు పరిశీలన

ఎంఏఓ బాలకృష్ణ నాయక్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలోని చందలూరు మరియు బసిరెడ్డిపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వి.బాలకృష్ణ నాయక్ సందర్శించడం జరిగినది. ఇందులో భాగంగా ఖరీఫ్ 2023 ఈ పంట నమోదు గూర్చి మరియు ఆ ప్రక్రియలో పాల్గొనడం జరిగింది. అధికారి మాట్లాడుతూ మండలం లోని ప్రతి ఒక్క రైతు సోదరులు వేసినటువంటి పంటలను 2023 సంవత్సరానికి గాను నీ మీ గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్ద ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాలని దాని యొక్క ప్రాధాన్యతను రైతు సోదరులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు జాన్ గోర్డాన్, సాయి చంద్రకాంత్ రైతు సోదరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి శిద్దా విరాళం

విశాలాంధ్ర-దర్శి : మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శుక్రవారం ముండ్లమూరు మండలం చింతలపూడి గ్రామంలో చర్చి నిర్మాణానికి శిద్దా రాఘవరావు 20,000 విరాళాన్ని ప్రకటించారు. ఆ నగదును వారి ప్రతినిధి మండాది సుబ్బారావు ద్వారా చర్చి పెద్దలకు దాసరి కోటేష్, దాసరి అంజయ్యలకు అందజేయడం జరిగింది.

రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఏఓ

విశాలాంధ్ర-పెద్దారవీడు : టూర్ డైరీలో భాగంగా మండలంలోని దేవరాజు గట్టు రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఏఓ సందర్శించడం జరిగింది. రైతు భరోసా కేంద్రంలో పలు రిజిస్టర్లు తనిఖీ చేసి రైతు భరోసా కేంద్ర సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం ప్రస్తుతం జరుగుతున్నటు వంటి ఈ పంట నమోదులో భాగంగా రైతు భరోసా కేంద్ర సిబ్బందితోపాటు మండల వ్యవసాయ అధికారిని కూడా పొలాలను సందర్శించి ఈ పంట నమోదును పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారినీ మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ మీ గ్రామాలలో గల రైతు భరోసా కేంద్ర సిబ్బంది ఈ పంట నమోదు చేయడం జరుగుతుందని పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్ర సిబ్బందితో కలిసి మీ పంటను నమోదు చేయించుకోవాలని రైతులకు చెప్పడం జరిగినది. ప్రస్తుతం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈ పంట నమోదు జరుగుతుందన్నారు. పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారులు కే బుజ్జి బాయ్ దేవరాజు గట్టు రైతు భరోసా కేంద్ర సిబ్బంది చిన్న గారు, రైతులు పాల్గొనడం జరిగినది..

భయం గుప్పెట్లో ప్రజల బతుకులు

- గ్రానైట్ రంగాన్ని అన్ని విధాల ఆదుకుంటాం
- యువతను నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తాం
- జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం
- ఒంగోలు నగర అభివృద్ధికి అన్ని విధాలుగా ఆదుకుంటాం
- యువగళంలో లోకేష్ హామీలు జల్లు
- 'సంతనూతలపాడు'లోకి 'యువగళం'

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు భయంగుప్పెట్లో బతుకీడుస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం 168వ రోజు పాదయాత్ర సందర్భంగా ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు పలు రంగాలుకు సంబంధించిన వర్గాలతో లోకేష్ మాట్లాడారు. లోకేష్ క్యాంపు ప్రాంతం వద్ద గ్రానైట్ రంగం ప్రతినిధులతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా గ్రానైట్ రంగ ప్రతినిధులు మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ.4 ఉన్న యూనిట్ విద్యుత్ ధర జగన్ పాలనలో రూ.7 కి పెరిగిపోయిందన్నారు. జగన్ కరెంట్ ఛార్జీలు తగ్గిస్తా అని మమ్మల్ని మోసం చేసాడన్నారు. 4 లక్షల మందికి ఉపాధిగా ఉన్న చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను జగన్ నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో 800 ఫ్యాక్టరీల్లో సగం మూత పడ్డాయన్నారు. గ్రానైట్ ఎక్స్ పోర్ట్ చెయ్యడానికి ఇబ్బంది పడుతున్నాం. కృష్ణపట్నం పోర్టు అదానీ కి ఇచ్చి ఇతర కంపెనీల కంటైనర్లు రాకుండా చెయ్యడం వలన ఎక్స్ పోర్ట్ పై ఒక్కో కంపెనీ కి రూ.60 వేలు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. రాయల్టీ తగ్గిస్తానని హామీ ఇచ్చిన జగన్ ఇప్పుడు వంద శాతం పెంచి మా పొట్ట కొట్టాడన్నారు. మైనింగ్ యాజమానుల పై విపరీతమైన ఫైన్లు వేసి వేధిస్తున్నారన్నారు. గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని జగన్ దెబ్బతీసాడన్నారు. ఓవర్ లోడ్ పేరుతో వేధిస్తున్నారు. ఫైన్లు విపరీతంగా పెంచేశారు. రూ.2 వేలు ఉన్న ఓనర్ పెనాల్టీ ని జగన్ రూ.20 వేలు చేసాడు. టన్ను పై వెయ్యి ఉన్న పెనాల్టీ జగన్ రెండు వేలు చేసాడన్నారు. 400 లారీలు గతంలో తిరిగేవి ఇప్పుడు కేవలం 40 లారీలు తిరిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రానైట్ రంగాన్ని ఆదుకుంటాం

నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీదార్లు, పేదలకి మధ్య యుద్ధం జరుగుతుందని, దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులే. మైనింగ్ రంగం పై ఆధారపడిన వారు కూడా జగన్ బాధితులే అన్నారు. జగన్ పాలనలో జనం భయంతో బ్రతుకుతున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ పై రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆధారపడి ఉన్నారు. అలాంటి రంగాన్ని జగన్ దెబ్బకొట్టాడన్నారు. గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడిన వారి పొట్ట కొట్టాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీ తీసుకొస్తామని, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న మంచి పాలసీలు అధ్యయనం చేసి మెరుగైన పాలసీ అమలు చేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాం. గతంలో ఇచ్చిన రేటుకే మీకు విద్యుత్ అందిస్తామని, మైనింగ్ రంగం పై జగన్ పెంచిన పన్నులు అన్ని తగ్గిస్తామని, మైనింగ్ పరిశ్రమను ఆదుకొనే బాధ్యత నేను తీసుకుంటా. మీ నుండి కోరేది ఒక్కటే ఎక్కువ మంది యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జగన్ మైనింగ్ పరిశ్రమను దెబ్బతీస్తూ తీసుకొచ్చిన అన్ని జీఓ లు రద్దు చేస్తామన్నారు. జ

నారా లోకేష్‌ను కలిసిన ఒంగోలు నిరుద్యోగ యువత

ఒంగోలు మంగమ్మకాలేజి జంక్షన్‌లో నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలోని లక్షలాది యువత గత నాలుగేళ్లుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మమ్మల్ని మోసం చేశారన్నారు. టీడీపీ పాలనలో అమలు చేసిన నిరుద్యోగ భృతిని రద్దు చేశారన్నారు. ఉద్యగావకాశాలు లేక ప్రకాశం జిల్లాకు చెందిన యువతీ యువకులు పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్తున్నారన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ప్రకాశంజిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

నారా లోకేష్ స్పందిస్తూ...

2019 ఎన్నికల్లో యువతకు అనేక హామీలిచ్చిన జగన్ దారుణంగా మోసగించారని, అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పి మొఖం చాటేశారన్నారు. ప్రశ్నించిన యువతపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నాడన్నారు. ఇంజినీరింగ్, పీజీ చేసిన యువతకు వలంటీర్ ఉద్యోగాలిచ్చి వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన 470మంది యువకులు నిరాశ,నిస్పృహతో ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 2024 జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ యువతకు యువగళం పథకం ద్వారా ప్రతినెలా రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వలసలను నివారిస్తామని హామీ ఇచ్చారు.

లోకేష్‌ను కలిసిన ఒంగోలు రైతులు

ఒంగోలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు వద్ద రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులు మాట్లాడుతూ పొగాకు, శనగ, మిర్చి వంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. జామాయిల్, సుబాబుల్ పంటలకు టన్నుకు రూ.5వేలు ఇప్పించాలని,గత పాలనలో రైతులకు ఇచ్చిన సబ్సిడీ పథకాలు, యంత్రాలు, పరికరాలు ఇవ్వాలన్నారు.

లోకేష్ స్పందిస్తూ

వ్యవసాయంపై అవగాహనలేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసమర్థ విధానాలతో దేశం మొత్తమ్మీద ఎపి రైతులను అప్పుల్లో మొదటిస్థానంలో నిలిపారన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానానికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు, మిర్చి, శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వారంగానికి ఎటువంటి షరతులు లేకుండా యూనిట్ రూ.1.50పైసలకు విద్యుత్ అందజేస్తామని, ఒంగోలు డైరీని పునరుద్దరించి పాడిరైతులకు అండగా నిలుస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

యువగళం..2200 కి.మీ. మైలురాయి

యువగళం పాదయాత్ర 2200 కి.మీ. మైలురాయికి చేరిన సందర్భంగా త్రోవగుంట (1వవార్డు)లో వానపడితే జలదిగ్బంధమవుతున్న ఒంగోలు నగరం సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకి హామీ ఇస్తూ లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించాను. శుక్రవారంతో యువగళం లోకేష్ పాదయాత్ర ఒంగోలు నియోజక వర్గంలో ముగిసి, సంతనూతలపాడు నియోజక వర్గంలోకి అడుగు పెట్టారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ బిఎన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

- పీఎఫ్ఎంఎస్ విధానం అమలు
- సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎట్టకేలకు రాష్ట్రప్రభుత్వం పదిహేనవ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీల ప్రత్యేక ఖాతాలకు జమ చేసినట్లు సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రా చారి తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనేక రకాలుగా ప్రభుత్వం పై చేసిన ఉద్యమ ఫలితంగా నిధులు విడుదల జరిగిందన్నారు.సర్పంచులు గత సంవత్సరం ప్రారంభించిన కొత్త ఆర్థిక సంఘం నిధులకాతాలకు జమ ఐనాయని అన్నారు. ఈ నిధులను పారదర్శకంగా చేసిన పనులకు సర్పంచులు సి. ఎఫ్.ఎం. ఎస్ విధానం ద్వారా కార్యదర్శి బిల్లు తయారు చేసిన అనంతరం సర్పంచ్ సంతకంతో బిల్లు తీసుకో వచ్చునన్నా రు.సీ.ఎఫ్.ఎం.ఎస్ విధానం రద్దు ద్వారా పంచాయితీల విస్తరణాధికారి సంతకం బిల్లుల చెల్లింపులు లోవసరం లేదని, ఆ విధానం రద్దు పరచారని తెలిపారు. ఈ విధానం అమలుకోసం కార్యదర్శులకు శిక్షణ ఇవ్వబడిందన్నారు. సర్పంచులు ఆయా కార్యదర్శులను సంప్రదించి నిధులను సద్వినియోగం చేసుకోవాలని వీర భద్రాచారి కోరారు. ఈ కార్యక్రమంలో జీల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బి.శ్రీరామ మూర్తి, కార్యదర్శి పూనాటి విక్రమ్,ఉపాధ్యక్షులు మన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగర్ జలాలను పరిశీలించిన వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శుక్రవారం దర్శి ఎస్. ఎస్. పి కాలువ పై పర్యటించి తాగునీటి పంపింగ్ కోసం ఏర్పాటు చేసిన మోటార్లను,జెనరేటర్‌లను పరిశీలించారు. అనంతరం ఫిల్టర్ బెడ్స్ ను పరిశీలించి ఆర్ ఎస్ ఎఫ్ పనిచేయు విధానం ను తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి ప్రజలకు తాగు నీరు అందించాలని సాగర్ కాలువల వెంట 50 లక్షల రూపాయలతో కరెంట్,జనరేటర్ అవసరాల కోసం నిధులను విడుదల చేయడం జరిగినది అని ఎక్కడ రాజీ పడకుండా అధికారులు నీటిని మల్లించాలని అదికారులను ఆదేశించామని తెలిపారు.సాగర్ నుండి మంచి నీటి కోసం నీళ్ళు విడుదల జరిగినది అని అన్నారు. దర్శి మండల ప్రజలకు స్వచ్ఛ మైన నీరు అందించాలని మరో ఆర్ఎస్ఎఫ్‌ను కూడా త్వరలో జిల్లా పరిషత్ నిధుల నుండి ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. అధికారులు, స్కీమ్ నిర్వహంకులు ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు స్వచ్ఛ మైన నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎం బాషా,మాజీ ఎఎంసి చైర్మన్ కెవి రెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, వీరగంధం కోటయ్య, కురిచేడు జెడ్. పి. టి. సి నుసుం నాగి రెడ్డి,మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవా రెడ్డి,దర్శి వైస్ ఎంపీపీ సోము దుర్గా రెడ్డి, బసిరెడ్డిపల్లి సర్పంచ్ కేసరి రాంభూపాల్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని రజానగరం, మల్కాపురం గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించి ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణ జరిగి ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. చెట్లు ఎక్కువగా నాటినట్లయితే వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వడియరాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు, గుంజి బుజ్జి కలెక్టర్ దినేష్ కుమార్‌కు మొక్కను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు కలెక్టర్‌తో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశామని మరియు మొక్కలు నాటడం వలన పర్యావరణానికి మరియు సమాజానికి జరిగే మేలు గురించి వివరించి చెబుతూ పర్యావరణం ఏ విధంగా పశుపక్షాదులకు జీవనాధారంగా ఉపయోగ పడుతుందో వివరిస్తూ మొక్కలు వలన కరోనా వంటి భయంకరమైన వ్యాధుల నుండి ప్రకృతి ద్వారా ఎలా చికిత్స పొంద వచ్చును కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఎంతో సంతోషించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సఫలీకృతం చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ వడ్డీరాజుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులుని మరియు వారి కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది. బాపట్ల జిల్లా అధ్యక్షులు తన్నీరు గజేంద్ర, మద్దిపాడు మండలం అధ్యక్షులు వేముల సుబ్బారావు, కోశాధికారి తన్నీరు వీరసాయి, కృష్ణారావు పాల్గొని కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో డిఎంఅండ్ హెచ్ఓ రాజ్యలక్ష్మిచే మొక్క నాటించటం జరిగింది.

వచ్చే ఏడాది నుంచి మార్కాపురంలో 'ఎంబీబీఎస్'

మున్సిపల్ పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వివిధ పథకాలలో ప్రజలకు 2.30 లక్షల కోట్ల రూపాయలను డిబిటి ద్వారా అందచేశారని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. శుక్రవారం మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్లు మంత్రి సురేషును ఘనంగా సన్మానించారు. మంత్రి సురేష్ మాట్లాడు తాను మార్కాపురం మున్సిపల్ ఓటరునని, ప్రతి ఒక్క విషయం తనకు తెలుసునని, మార్కాపురం మున్సి పాలిటీని రాష్ట్రంలోనే మోడల్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. 3కోట్ల రూపాయలతో మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి అనుమతి ఇస్తానని, వెంటనే ప్రతి పాదనలు పంపాలని చెప్పారు. పులి వెందుల, డోన్ మున్సిపల్ కార్యా లయాలను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్నీ మున్సిపాలిటీల్లో ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల ఏర్పాటు చేపట్టామన్నారు. జగనన్న పాలనలో జవాబుదారీ తనానికి పారదర్శక పాలన ఉందన్నారు. ప్రతి రూపాయి పేదవారికి నేరుగా అందాలనే లక్ష్యంతో డిబిటి ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో గతంలో కంటే మంచి ప్రతిపాలన ఉందన్నారు. పారిశుద్ధ కార్మికుల కష్టాలను తెలుసుకున్న ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి అధికారంలోనికి రాగానే వారి జీతాలు పెంచారన్నారు.

ప్రత్యేక నిధులివ్వండి - ఎమ్మెల్యే కేపీ :

మార్కాపురం మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులివ్వాలని ఎమ్మెల్యే పి.నాగార్జునరెడ్డి మంత్రి సురేష్‌ను కోరారు. ఇప్పటికే వార్డుల అభివృద్ధి కోసం 25కోట్లతో ప్రతిపాదనలు పంపామని వాటిని ఆమోదించాలని కోరారు. ముఖ్యమంత్రి సహకారంతో మెడికల్ కాలేజీ, 22 కోట్లతో ఆరు వార్డుల్లో సాగర్ నీటి సరఫరాకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే ఏడాదినుంచి మార్కాపురం మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ప్రవేశాలకు ప్రభుత్వం అనుమతిచ్చిందని ఎమ్మెల్యే చెప్పారు. మంత్రి సురేష్ చొరవ వలన అమృత్ 2.1 పథకంలో ఫేజ్-1లో మార్కాపురంకు 3 కోట్లు, ఫేజ్-2 62 కోట్లు, పొదిలి నగర పంచాయిత్కి ఫేజ్-1కు 7.30 కోట్లు. ఫేజ్-2కు 50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.. మార్కాపురం మున్సిపాలిటీలో ఇప్పటివరకూ 35 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అనంతరం కౌన్సిలర్లు మంత్రి సురేష్, ఎమ్మెల్యే కె.పి. చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్చార్జి కమీషనర్ సుబానీ, ఎఇ ఆది నారాయణ, మేనేజర్ శ్రీనివాసన్, శానిటరీ ఇన్స్పెక్టర్ రసూల్ పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడిని కలిసిన అంబటి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు సమస్యలపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని దోర్నాల మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి తమ సమస్యలను వివరించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ రాజకీయ సమీక్ష నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో టిడిపి పార్టీకి గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపినట్లు ఆయన తెలిపారు. పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర, ఎర్రగొండపాలెం మండల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, ఎర్రగొండపాలెం మండల టీడీపీ మాజీ అధ్యక్షులు షేక్ జిలాని, దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అంబటి వీరారెడ్డి, పెద్దారవీడు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు వేన్నా వెంకటరెడ్డి, త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఉట్ల సీతయ్య పాల్గొన్నారు.

ఘనంగా పువ్వాడి వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి రాధ క్రిష్ణ 10వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు పువ్వాడి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీని ఎంతో బలోపేతం చేశారని, సమాజ సేవలో ముందుండేవారిని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కంకణబద్ధులై పని చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు లక్ష్మీ నరసపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, అడిసుమల్లి ప్రభాకర్ చౌదరి, మోరబోయిన గంగరాజు యాదవ్, పందిటి హరీష్, మాన్నం రమణయ్య, డోలా శేషాద్రి, హుస్సేన్ రావు యాదవ్, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి రామారావు, ఇర్రి కోటిరెడ్డి, ఓరుగంటి సుబ్బమ్మ పాల్గొన్నారు.

శిలాఫలకాలపై వైసీపీ నేతల పేర్లు తొలగించాలి

మండల తెలుగు రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పామూరు : శిలాఫలకాలపై వైసీపీ నాయకులు పేర్లను తొలగించాలని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం రమణయ్య మాట్లాడుతూ మండలంలోని కంబాలదిన్నె రైతు భరోసా కేంద్రం నిర్మాణం శిలాఫలకంపై ప్రోటోకాల్ పాటించకుండా వైసీపీ నాయకుల పేర్లు శిలాఫలకంపై వేయడాన్ని టిడిపి నాయకులు తప్పు పట్టారు. సంబంధిత అధికారులు తమ తప్పును తెలుసుకొని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రాజా రహమతుల్లా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి, శేషం మోషే, షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

నీటి వనరులపై అవగాహన

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పెద్దవరం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఎఫర్ట్ వారి ఆధ్వర్యంలో గ్రామములో ఉన్న వనరులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం కల్పించడం జరిగింది. ఆ గ్రామస్తులు ఊరంతా కలయ తిరుగుతూ ట్రాన్సెండ్ వర్క్ గ్రామంలో ఉన్న వనరులు ఏంటి వాటిని ఏ విధంగా ఉపయోగించుకొనవలెనని గ్రామములో ఉన్న సమస్యలు ఏంటి అనేది అర్థం చేయించడం గుర్తించడం జరిగింది గుర్తించిన సమస్యలను వనరులను అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ టీం జెస్సి గ్లోరీ ఆశా కార్యకర్త మాధ మల్లేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్ మాద సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పీసీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలు వారి అవసరాలు దెబ్బ తినకుండా వారికి స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలన్న ఉద్దేశంతో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఎంపీడీవో ఎంఈఓలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలే మానవాళికి మనుగడ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మొక్కలే మానవాళికి మనుగడ అని యర్రగొండపాలెం ఎంఇఓ పి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎంఇఓ కేజీబీవి, ఏపీటీడబ్ల్యు ఆర్ఎస్ పాటశాలల్లో మొక్కలు నాటే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఆధారం అని వాటిని నాటి పచ్చదనాన్ని పెంచడం తో పాటు, మానవాళికి ఆక్సిజన్, కలప, ఔషధాలు మరింత వర్షాలు కురిసే విధంగా చెయ్యా లని విద్యార్థులను ఉపాధ్యాయులను కోరారు. మొక్కలు నాటిన తర్వాత వాటిని పరిరక్షించే బాధ్యత కూడా విద్యార్థులు చేపట్టేలా ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రోత్స హించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, తిరుమల దేవి, ఉపాధ్యాయులు విజయ కుమార్, శ్రీను నాయక్, స్వాతి, పీసీ చైర్మన్ రాంబాబు, ఆయమ్మలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలే మోసం చేస్తున్నాయి

రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలే మోసం చేస్తున్నాయనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక రైతు సంఘం కార్యాలయం వద్ద నియోజకవర్గ రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నియోజకవర్గ రైతు సంఘం కోశాధికారి నక్క తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి శ్రీనివాస్ మాట్లాడుతూ కౌలు రైతులు గుర్తింపు కార్డులు అందించాలి. వారికి బ్యాంక్ రుణాలు ఇచ్చి ఆదుకోవాలి.దేవాదాయ ధర్మాదాయ భూములు సాగుచేసే రైతులకు కౌలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.యస్సీ యస్ ట్టి మైనారిటీ రైతులకు కౌలు వేలంలో అవకాశం కల్పించాలి. ఈ నెల 30 న విజయవాడలో జరుగు కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో జరుగు రైతు సదస్సులో ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి కోరారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితమే వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యి రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారన్నారు. ఈదశలో రైతులకు అవసరం అయినా ఎరువులు, పురుగు మందులు అందిచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుండగా దాని నుండి ప్రభుత్వం పక్కకు తప్పుకుంటుందని అన్నారు. కేవలం పచ్చి రొట్టె, లేక విత్తనాలు ఇచ్చి సబ్సిడీ ఇవ్వకుండా రైతులను పూర్తిగా అప్పుల ఊబిలోకి నెడుతూ వుందని అన్నారు. రైతు బరోసా కేంద్రాల ద్వారా విత్తనాల మొదలుకొని పంటను కొనే వరకు అన్నీ రైతు భరోసా కేంద్రాలలో నిర్వహిస్తామని ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటుందని అన్నారు. దేశంలో ప్రతి రైతు కుటుంబం 75 వేల రూపాయలు రుణ భారం కలిగి ఉందని ఆయన అన్నారు. రోజుకు సగటున 30 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయనన్నారు. ప్రతి 50 నిమిషాలకు ఒక రైతు చనిపోవడం జరుగుతుందని అయన అన్నారు. ప్రతి రోజూ 2 వేలమంది రైతులు వ్యవసాయం వదిలి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస వెళ్తున్నారని అన్నారు తెలంగాణ తరహాలో ప్రతి యకరాకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న 13500 రూపాయలు ఒక పావు యేకరాకు పెట్టుబడికి సరిపోవడం లేదని యద్దేవా చేశారు. వచ్చే నెల ఆగస్ట్ 7న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు మన రాష్ట్రంలో ఒక్కో స్మార్ట్ మీటర్ కు 35 వేల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల విషయంలో ఒక పెద్ద కుంభకోణం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం త్రిపురాంతకం తహసీల్దార్ కిరణ్‌ను కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు పుర్ణకంటి తిరుమలయ్య, సీనియర్ నాయకులు టి చెన్నయ్య, విశ్వరూపచారి, లింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పడిందో తెలియని వ్యక్తి చైర్మన్?

- టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాజేష్ ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ ఎప్పుడు ఏర్పడిందో తెలియని వ్యక్తి ఆశాఖకు చైర్మన్‌గా ఉండటం సిగ్గుపడాల్సిన విషయమని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాజేష్ ధ్వజమెత్తారు. వైశ్యకార్పొరేషన్ చైర్మన్ లోకేశ్ పై, టీడీపీపై చేసిన ఆరోపణలకు నిలదీస్తూ యువగళం పాదయాత్ర క్యాంపు ప్రాంతంలో శుక్రవారం టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాజేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా దూండి రాజేష్ మాట్లాడుతూ పవర్ లేని పదవుల్లో ఉన్న అలాంటి వ్యక్తులు ఊరికే గడ్డులు చించుకుంటూ, తొడలు కొట్టినంత మాత్రాన టీడీపీ వైశ్యులకుచేసిన మేలు మరు గునపడి పోదన్నారు. సదరు చైర్మన్ గానీ, ముఖ్యమంత్రి, మంత్రులు గానీ ఈ నాలుగేళ్ల లో ఆర్యవైశ్యలకు ఏంచేశారో సమాధానం చెప్పగలరా? వైసీపీప్రభుత్వంలో ఆర్యవై శ్యలకు అందించిన సంక్షేమంపై వాస్తవాలతో శ్వేతపత్రం విడుదలచేసే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా? అంటూ నిలదీశారు. టీడీపీహాయాంలో ఆర్యవైశ్యలకు పలు పదవులతో పాటుగా పలు సంక్షేమ పథకాలు అందాయన్నారు.2014లో జగిగిన ఎన్నికల్లో టీడీపీ ఆర్యవైశ్యులకు 7 ఎమ్మెల్యే సీట్లు కేటాయించింది. ప్రకాశం జిల్లాలో శిద్దారాఘవరావు, అన్నా రాంబాబుకి సీట్లు ఇచ్చింది. టీ.జీ.వెంకటేశ్, సుభాశ్ చంద్ర బోస్, శ్రీరామ్ తాతయ్య, మద్దాలి గిరిధర్ రావు, వెల్లంపల్లి శ్రీనివాస్ (టీడీపీ పొత్తుతో పోటీచేశాడు). ఎన్నికల్లో ఓడిపోయిన టీ.జీ.వెంకటేశ్ ను తెలుగుదేశంపార్టీ రాజ్యసభకు పంపింది. శిద్దారాఘవరావుకి తర్వాత ఎమ్మెల్సీ ఇచ్చారు. వీరితో పాటు, 9 మున్సిపల్ చైర్మన్ స్థానాలు, వైస్ చైర్మన్లు, 6 రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు, లెక్కకు మిక్కిలి కార్పొరేషన్ స్థానాలు కట్టబెట్టిందన్నారు.

నియోజకవర్గ ప్రజలకు మొహర్రం శుభాకాంక్షలు

దారపనేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మొహరం (పీర్ల పండగ) శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ సర్వమత సౌభ్రాతత్వంతో జరుపుకునే ఏకైక పండగ పీర్ల పండగని, పీర్లను వీధుల వెంట మేళ తాళాలతో, తప్పెట్ల ధ్వనాలతో ఊరేగిస్తూ ఎంతో సంబరంగా జరుపుతారని, దారపనేని పేర్కొన్నారు. పీర్లు గుండంలోకి వెళ్లి వచ్చిన తర్వాత గుమ్మటాలతో గ్రామంలో ఎన్ని చావిడీలు ఉన్నాయో అన్ని చావిడిల లోని పీర్లను ఊరేగిస్తూ ముజావర్లు గ్రామానికి పట్టిన చీడ, పీడ తొలగిపోవాలని శ్లోకాల ద్వారా ప్రార్థిస్తారని దారపనేని తెలిపారు.

ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కనిగిరి : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ భూమిని రక్షించడానికి ప్రకృతి సహజ వనరులను అయిన నీరు, గాలి, నేల, శక్తి, వృక్షసంపద, ఖనిజాలు మరియు జంతు వంటి వివిధ సహజ వనరులను రక్షించడం ఈ రోజును పాటించడం వెనుక ప్రధాన లక్ష్యం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని ఎంపీడీవో మల్లికార్జున రావు సూచించారు. మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం దేవుడు సృష్టించిన ప్రకతి వనరులను అవసరానికి మించి వాడు కుంటున్నాడు. ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసిపల్లి ఇంచార్జి మండల విద్యాధికారి జి.సంజీవ్, కనిగిరి మండల విద్యాధికారి 2 యు వి నారా యణరెడ్డి, ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి,పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వెలుగురి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే టీజెఆర్ సుధాకర్ బాబు తెలిపారు. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో 3వ రోజు శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అభిమానులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు వేయించాలని, సైడు కాల్వలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే టీ.జెఆర్ సుధాకర్ బాబుకు ఎస్సీ కాలనీ ప్రాంత ప్రజలు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సుధాకర్ బాబు సంబంధిత అధికారులకు వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోమని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా తీసుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తాకిన ప్రతి గడప గడపలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పొందిన మహిళల కళ్ళల్లో ఆనందం కనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎనిగంటి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ,గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, కొంజేటి సురేష్ బాబు, పరంధామరెడ్డి, ఇనగంటి రమణారెడి, ఎంపీటీసీ తాటి అనురాధ, డైరెక్టర్లు చెన్నకేశవులు, విజయ కుమార్, మద్దిసాని రాజేష్, నల్లూరి రాజా, కందుల దానియేలు, త్రినాథ్ రెడ్డి, ప్రవీణ్, పొద శ్రీధర్, ప్రసన్నకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో అన్ని స్పెషాలిటీ పోస్టులు భర్తీ చేసేలా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు సర్వజన ఆసుపత్రి (జి.జి.హెచ్.) లో ప్రజలకు ఉపయోగపడేలా పూర్తి స్థాయిలో వనరులను ఉపయోగించుకోవడానికి ప్రణాళికలు తయారు చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భద్రత విషయంలో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన జి.జి.హెచ్.నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి. విభాగాలను, అర్థోపెడిక్, సైకియాట్రీ, న్యూరాలజీ, ఆస్తమాలజీ, ఎముకల, సాధారణ ఒ.పి. సేవలను అడిగి తెలుసుకున్నాడు. అక్కడి రిజిస్టర్ అని తనిఖీ చేశారు. రోగులతో ప్రత్యేకంగా మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జి.జి.హెచ్‌లో అన్ని స్పెషాలిటీ పోస్టులు భర్తీ చేసేలా చర్యలు తీసుకొని వారు పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు తగిన పరికరాలు సమకూర్చుకునే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం అందకపోతే వారు వైద్యంపై ఖర్చు చేసి మరింత పేదరికంలో కూరుకు పోతారని అన్నారు. జి.జి.హెచ్‌లో అన్ని రకాల సమస్యలపై వారానికి ఒక సారి సమీక్ష చేసుకుంటూ మార్పులు దిశగా అడుగులు పడాలని, ఆసుపత్రిని సొంతంగా భావించి వైద్యులు, సిబ్బంది పని చేస్తే మార్పు వస్తుందని దిశా నిర్దేశం చేశారు.

మహిళా మార్టును ప్రారంభించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర - మార్కాపురం టౌన్: రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి జగనన్న మహిళా -మార్టు చేయూతని స్తున్నాయని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభి వృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం మార్కాపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక మహిళా గ్రూపుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో 9వ జగనన్న మహిళా మార్టును ఆయన ఎమ్మెల్యే "కెపి నాగార్జునరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం 21 సచివాలయాల పరిధిలో చెత్తను తరలించేందుకు ఈ ఆటోలను ఆయన. ప్రారంభించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ పట్టణంలో సచివాలయాల పరిధిలో చెత్తను తరలించేందుకు ఈ అటోలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భముగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా మార్టును ప్రారంభించడం సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నీ మున్సి పాలిటీల్లో జగనన్న మహిళా మార్టులను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో జగనన్న మహిళా మార్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిఎం మహిళా పక్షపాతిగా మారాడని, ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ద్వారానే చేస్తూ వారిని, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయిస్తున్నారన్నారు. బహుళ జాతి సంస్థలు ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు చేసి జగనన్న మహిళా మార్టులో అందుబాటులో ఉంచుతున్నా మని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సురేష్ చెప్పారు.

ఆహా క్యాంటీన్ ఏర్పాటు

ప్రజలకు మధ్యాహ్న సమయంలో తక్కువ ధరకు మంచి భోజనం అందించేందుకు ఆహా క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి తెలిపారు. 30 రూపా యలకే పులిహోర, పెరుగన్నం, వెజిటబుల్ బిర్యానీ ఏర్పాటుచేస్తున్నామని. మధ్యాహ్నం 12 నుంచి 2 వరకు అందు బాటులో ఉంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్, మెప్మా ఎండి విజయలక్ష్మి, మెప్మా పిడి రవికుమా మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయి అంజమ్మ శ్రీనివాసులు, ఎఎమ్సి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెం ఇన్చార్జి కమీషనర్ సుబానీ, పట్టణ మహిళ సమాఖ్య అధ్యక్షురాల కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి, శ్రీశైల దేవస్థానం బోర్డు మెంబరు దాక్ష కనకదుర్గ, పార్టీ కౌన్సిలర్లు బుస్సెట్టి నాగేశ్వరరావు, కొత్త క్రిష్ణ, సిరాజ మంగమూరి శ్రీను, డి కరిముల్లా, డి. హర్షిత, అరుణ, రంగలక్ష్మి, భాను షేక్షావలి, రోజిడియా, ఉత్తమకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఓటమి కోరుతూ పోలేరమ్మకు మొక్కులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఓ పక్క ఉప్పు గుండూరులో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా అదే గ్రామంలో వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఓటమి కోరుతూ పోలేరమ్మకు మొక్కులు చెల్లించుకొని మూడో రోజు తమ నిరసన కొనసాగించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తల పతనం దిశగా పనిచేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర బాబు రాజకీయ ఓటమి చందాలని కోరుతూ వినూత్న రీతిలో వైసిపి సీనియర్ నాయకులు పూజలు నిర్వహించి మూడో రోజు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు.శుక్రవారం ఉప్పుగుండూరు గ్రామంలోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో వైసిపి సీనియర్ నాయకులు మద్దిసాని నాగేశ్వరరావు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అధికారంలో ఉన్నన్నాళ్ళు పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమం మరిచి బస్మాసురుడిలా తమను పతనం చేయాలని చూసినందుకు గాను పోలేరమ్మ తల్లి ఎమ్మెల్యే టి జే ఆర్ సుధాకర్ బాబుకు శాశ్వత రాజకీయ పతనం చేయాలని కోరారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ఇప్పటి ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ బాబు గెలుపొందాలని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులమైన తాము తమ వెంట నడిచిన కార్యకర్తలు పోలేరమ్మ తల్లికి మేకపోతును సమర్పించి మెక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు ఆనాడు పోలేరమ్మ తల్లి కృప వల్ల ఎమ్మెల్యేగా సుధాకర్ బాబు గెలుపొందడం జరిగిందన్నారు గెలిచిన నాటినుండి ఆయన గెలుపు కోసం ఎన్నో కష్టనష్టాలను భరించి కృషిచేసిన తమను గుర్తించకుండా తన స్వార్థం కోసం తనకు నచ్చిన వారికి పదవులు ఉద్యోగాలను పార్టీ పదవులను అమ్ముకోవడం జరిగిందన్నారు. రోజురోజుకీ నిజమైన పార్టీ కార్యకర్తలు అన్యాయానికి గురై ఏలాటి ప్రభుత్వ లబ్ధి పొందకపోవడంతో పాటు ఎమ్మెల్యే అక్రమ కేసులను బనాయించడం జరిగిందన్నారు. ఇన్ని రోజుల నుండి ఎమ్మెల్యే వ్యవహారశీలిని చూసి విసుకు చెందామన్నారు. కార్యక్రమంలో నంబూరు నాగయ్య, సాదినేని నాగేశ్వరరావు, అత్తంటి వినోద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటండి ఆరోగ్యంగా ఉండండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మొక్కలు నాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మొక్కల నాటారు. ఎంపీడీవో మాట్లాడుతూ మొక్కల నాటకంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని గ్రామాలలో నివాస ప్రాంతాల యందు, ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో మొక్కలు నాతితే ఆక్సిజన్ పెరిగి కాలుష్యం నియంత్రణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాసు ప్రసాద్, ఎంఈఓ2 గాయం రామిరెడ్డి, ఎస్ ఓ సుశీల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండుగ

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రాణత్యాగానికి ప్రతీకగా నిలిచిన పీర్ల పండుగ మూడవరోజు పెద్ద షరిగత్ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నుండి మండలంలోని మాధవరం, తూర్పు గంగవరం, సోమవరప్పాడు, రమణాలవారి పాలెం, రామభద్రపురం, నాగం బొట్ల వారి పాలెం, బొద్ది కూరపాడు తదితర గ్రామాలలోని పీర్ల చావిడిల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. డప్పు వాయిద్యాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించబడి పూలమాలలతో ప్రత్యేక ఆకర్షణీయంగా పీర్లను అలంకరించి ఉత్సవాల కొరకు ముస్తాబు చేశారు. ముఖ్యంగా తూర్పు గంగవరం గ్రామంలోని యత్తపు వారి వీధిలోని పీర్ల చావిడిలో 35 సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా పీర్ల పండుగ ఉత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పరమత సహనాన్ని చాటిచెబుతూ యత్తపు వారి వీధిలోని హిందువులు భక్తిశ్రద్ధలతో పీర్లకు దేవతలకు నైవేద్యాలను సమర్పించి తమను తమ వీధిని ప్రజలను కాపాడాలని కోరుకున్నారు. మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్ల ప్రాణత్యాగంతో నిర్వహించబడుతున్న ఈ మొహరం పండుగ వేడుకల వల్ల ఆ దేవతలు తమను కాపాడాలని వేడు కున్నారు.

కనిగిరి ప్రజలకు మొహర్రం శుభాకాంక్షలు

వైసీపీ నాయకులు సానా రమణారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు, సోదరీమణులకు వైయస్సార్సీపి నాయకులు సాన రమణారెడ్డి మొహరం (పీర్ల పండగ) శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ జరుపుకునే ఏకైక పండగ పీర్ల పండగని, పీర్లను వీధుల వెంట మేళ తాళాలతో, తప్పెట్ల ధ్వనులతో ఊరేగిస్తూ ఎంతో సంబరంగా ఉత్సాహంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు అల్లా దయవల్ల సుఖశాంతులతో ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆశాభావం చేశారు.

మొక్కలను నాటి ప్రకృతిని కాపాడుకుందాం

విద్యాశాఖ అధికారి బి.శివన్నారాయణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాట ప్రకృతిని కాపాడుకుందాం అని విద్యాశాఖ అధికారి బి శివన్నారాయణ అన్నారు. స్థానిక పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలో మల్లికార్జున్ నగర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి శివన్నారాయణ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనం నుండే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ మల్లికార్జున్ నగర్ గిరిజన కాలనీలో ఇంటింటికి పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కోటపాటి నారాయణ, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రమణి సిఆర్‌పి వంశీ, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'లో పాల్గొన్న చింతలచెరువు

విశాలాంధ్ర-కనిగిరి : ఒంగోలులో మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డితో కలసి శుక్రవారం ఒంగోలులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై యం ప్రసాద్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు సూరసాని మోహన్ రెడ్డి, పులి రమేష్, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, ముత్యాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్లపాడు ఓ విత్తన దుకాణాలపై కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు, ఇన్వాయిస్ రేట్లను తనిఖీ చేశా మన్నారు. త్రన దుకాణంలో ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ లేనందువల్ల 196.6 కేజీల విత్తనాలను రూ.106198/- అమ్మకాలను నిలిపివేయడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.